జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 25-11-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 520 పేజీలు: 4 వెల : రూ.7

# 100% సక్సెస్ రేట్‌కు కేరాఫ్.. కిమ్స్





* శ్రీకాకుళం వైద్య రంగంలో సరికొత్త శకం
* ఆరోగ్యానికి విశ్వసనీయ కేంద్రం
* సూపర్ స్పెషాలిటీ సేవలు ఇక స్థానికం
* శ్రీకాకుళం కిమ్స్‌లో ప్రపంచ స్థాయి వైద్యం
* తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యసేవలు
* 300 పడకలు, ఆధునీక శస్త్ర పరికరాలు
* న్యూరో, గుండె చికిత్సలకు 'క్యాథ్ ల్యాబ్
* 33 మంది నిపుణులతో నిరంతర ఆరోగ్య సేవలు
* 24 గంటలు సేవలు, అత్యుత్తమ నర్సింగ్
* అన్ని రకాల వైద్యసేవలకు ఒకటే ప్లాట్‌ఫారం
* ఆంధ్రా, ఒడిశావాసుల మన్ననలు పొందుతున్న కిమ్స్

**శ్రీకాకుళం, నవంబరు 24 (వార్త):** ఉత్తరాంధ్ర ప్రజలకే కాకుండా సరిహద్దులోని ఒడిశా రాష్ట్ర ప్రజలకు సైతం ప్రపంచస్థాయి వైద్య సేవలు శ్రీకాకుళంలో ఏర్పాటు చేసిన కిమ్స్‌లో అందుతున్నాయి. శ్రీకాకుళంలోని కిమ్స్ ఆసుపత్రిని అత్యాధునిక సౌకర్యాలతో ఆధునీకరించి, గత జూన్ 15న ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ ఆరు నెలల కాలంలో, కిమ్స్ శ్రీకాకుళం జిల్లా ఆరోగ్య రంగానికే ఒక నూతన దిశను, నూతన మార్గదర్శనాన్ని చూపింది. 300 పడకల సామర్థ్యం, అత్యాధునిక ఐసీయూలు (సీసీయూ, ఎన్ఐసీయూ, పీఐసీయూ, న్యూరో ఐసీయూ), క్యాథ్ ల్యాబ్ వంటి సౌకర్యాలతో, విశాఖపట్నం వంటి పెద్ద నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ప్రాణాపాయ పరిస్థితుల్లో సైతం అత్యుత్తమ వైద్య సేవలను స్థానికంగానే అందిస్తూ ప్రజల నమ్మకాన్ని గెలుచుకుంది.

## సిక్కోలుకు వరం.. కిమ్స్

శ్రీకాకుళం జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కిమ్స్ ఆధునీకరణ ఒక గొప్ప వరంగా మారింది. అత్యంత క్లిష్టమైన గుండె చికిత్సలు, న్యూరో సంబంధిత శస్త్రచికిత్సలు, ల్యాపరోస్కోపిక్ సర్జరీలు, జాయింట్ రీప్లేస్‌మెంట్లు వంటి సూపర్ స్పెషాలిటీ సేవలను నిపుణులైన 33 మందికి పైగా వైద్య బృందం ఇక్కడే విజయవంతంగా అందిస్తోంది. 24/7 అత్యవసర సేవలు, డయాలసిస్, అత్యాధునిక డయాగ్నస్టిక్ సేవలు (ఎమ్ఆర్ఐ, సీటీ స్కాన్) వంటి సదుపాయాలు రోగులకు తక్షణ మరియు సమగ్ర చికిత్సను అందించడానికి దోహదపడుతున్నాయి. కార్పొరేట్ కంపెనీలతో టై-అప్‌లు, క్యాష్‌లెస్ హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యం వంటివి ఆర్థిక భారం తగ్గించి, మరింత మందికి వైద్య సేవలను చేరువ చేశాయి.

## ప్రపంచ స్థాయి ప్రమాణాలతో..

కిమ్స్ శ్రీకాకుళం ఆసుపత్రి కేవలం అత్యాధునిక సాంకేతికతతోనే కాక, ప్రపంచస్థాయి ప్రమాణాలతో సేవలందిస్తూ, కిమ్స్ హాస్పిటల్స్ నెట్‌వర్క్‌లో ఒక కీలక స్థానాన్ని పదిలం చేసుకుంది. ఈ ఆసుపత్రి జిల్లా వైద్య రంగానికి ఒక పెద్ద మార్పును తీసుకువచ్చి, ఆరోగ్య రక్షణలో ఒక విశ్వసనీయ కేంద్రంగా నిలిచింది. ఈ విజయవంతమైన ఆరు నెలల ప్రయాణం, కిమ్స్ శ్రీకాకుళం యొక్క 'మిషన్: ఆరోగ్య రక్షణ - విజన్ సమగ్ర వైద్య సేవలు' నిరూపిస్తుంది. ప్రజారోగ్యానికి భరోసా ఇస్తూ, అత్యుత్తమ వైద్య ప్రమాణాలతో, శ్రీకాకుళం జిల్లా ప్రజలకు ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు కిమ్స్ ఆసుపత్రి బలమైన పునాది వేసింది.

## మా లక్ష్యం ఒకటే..

పేద ప్రజలకు సైతం అత్యంత తక్కువ ఖర్చుతో, అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలను అందించడం. కేవలం పెద్ద నగరాల్లో మాత్రమే లభించే అత్యాధునిక సాంకేతికతను, నిపుణులైన వైద్యులను శ్రీకాకుళంలోనే అందుబాటులోకి తెచ్చాం. ఉత్తరాంధ్ర ప్రజలు ఆరోగ్య సేవలకు దూరం కాకూడదు, ఆర్థికంగా ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతోనే ఈ నూతన ఆసుపత్రిని తీర్చిదిద్దాం. నాణ్యతలో రాజీ పడకుండా, ప్రతి ఒక్కరికీ ఆరోగ్య భరోసా కల్పించడమే మా కర్తవ్యం.

- డా.గూడెన సోమేశ్వరరావు
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్,
కిమ్స్ హాస్పిటల్స్, శ్రీకాకుళం

# కట్టుకున్నోడే.. కడతేర్చాడు



**సంతబొమ్మాళి, నవంబరు 24 (వార్త):** నౌపడలో గుర్తుతెలియని వివాహిత మృతి కేసును పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. భర్తే ఆమె పాలిట యమకింకరుడయ్యాడు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను సోమవారం నౌపడ పోలీస్‌స్టేషన్‌లో టెక్కలి డీఎస్పీ లక్ష్మణరావు మీడియాకు వెల్లడించారు. టెక్కలి మండలం కొండభీంపురం గ్రామానికి చెందిన దాసరి బాలకృష్ణతో నందిగామ మండలం శివరాంపురం గ్రామానికి చెందిన కొనారి పుష్పలతకు 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. వీరు అన్యోన్యంగానే ఉండేవారు. గత మూడు సంవత్సరాలుగా కుటుంబంలో కలహాలు తలెత్తాయి. భర్త బాలకృష్ణ వ్యసనాలకు బానిసై భార్య పుష్పలతను అనుమానిస్తూ పనికి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండేవాడు. దీంతో వారి మధ్య తరచూ గొడవలు జరిగేవి. దీంతో భార్య పుష్పలత గ్రామ పెద్దలను సంప్రదించి భర్తపై ఫిర్యాదు చేసింది. గ్రామ పెద్దలు వారిద్దరినీ పంచాయితీకి పిలిచి భర్త బాలకృష్ణను మందలించి సరిగా కాపురం చేసుకోవాలని చెప్పి పంపివేశారు. అందరి ఎదుట తన భార్య అవమానించిందని భావించి ఆమెపై కక్ష పెంచుకొని చంపడానికి నిర్ణయించుకున్నాడు. భర్త పెట్టిన బాధలను భరించలేక పుష్పలత పిల్లలను తీసుకుని తన కన్నవారి ఇంట్లో ఉంచింది. నందిగాం గ్రామంలో ఇల్లు అద్దెకు తీసుకొని ఒంటరిగా ఉంటోంది. భర్తపై మెయింటెనెన్స్ కేసు కూడా వేసింది. దీంతో కోపంతో రగులుతున్న బాలకృష్ణ భార్యను చంపడానికి అవకాశం కోసం ఎదురుచూశాడు. ఈనెల 20వ తేదీన భార్య పుష్పలత ఫోన్ చేసి పిల్లల గురించి మాట్లాడాలని రమ్మని బాలకృష్ణకు పిలిచింది. ఇదే అవకాశంగా భావించి భార్య పుష్పలతను టెక్కలిలో కలుసుకున్నారు. ఎవరూ లేని చోట మాట్లాడుకుందామని చెప్పి నమ్మించి ద్విచక్ర వాహనంపైన భార్య పుష్పలతను ఎక్కించుకొని నౌపడ మూడు రోజుల జంక్షన్ సమీపంలో ఉన్న ముళ్ళ పొదల వద్ద తీసుకుని వెళ్లి ఆపాడు. అక్కడ మాట్లాడుతున్నట్లు నటించి తనతో తీసుకుని వచ్చిన వెదురు కర్రతో తల, ముఖంపై బలంగా కొట్టి చంపేశాడు. ఆ తర్వాత ఆమె సెల్ ఫోను, కర్రను అక్కడకు దగ్గరలోనే ముళ్లపొదలో దాచిపెట్టి ద్విచక్ర వాహనంపైన బాలకృష్ణ వెళ్లిపోయాడని డీఎస్పీ తెలిపారు. నౌపడ వీఆర్వో డి.జోగారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దాసరి బాలకృష్ణను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు తెలిపారు. మీడియా సమావేశంలో టెక్కలి రూరల్ సీఐ శ్రీనివాసరావు, నౌపడ ఎస్సై నారాయణస్వామి ఉన్నారు.



* భార్య, భర్తల మధ్య తరచూ కలహాలు
* పెద్దమనుషుల ముందు అవమానించిందని కసి పెంచుకున్న భర్త
* మాట్లాడుదాం రమ్మని చెప్పిన భార్య
* అవకాశం కోసం ఎదురుచూసిన భర్త
* నౌపడ మూడు రోడ్ల జంక్షన్ వద్ద నిర్మానుష్య ప్రాంతంలో కర్రతో తలపై కొట్టిన భర్త
* అక్కడికక్కడే భార్య మృతి
* వివరాలు వెల్లడించిన టెక్కలి డీఎస్పీ లక్ష్మణరావు



# డ్రగ్స్ వద్దు.. బ్రో!

* మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి * ప్రముఖ సినీ నటి రితికా నాయక్ * 'డ్రగ్స్ వద్దు బ్రో' పోస్టర్ ఆవిష్కరణ


**శ్రీకాకుళం, నవంబరు 24(వార్త):** మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ప్రముఖ సినీ నటి రితికా నాయక్ అన్నారు. ఓ ప్రవేట్ కార్యక్రమంలో భాగంగా సోమవారం శ్రీకాకుళం జిల్లాకు విచ్చేసిన నటి రీతికా నాయక్ జి.టి.రోడ్డులో శ్రీకాకుళం రెండువ పట్టణ పోలీసులు ఆధ్వర్యంలో డ్రగ్స్ వద్దు బ్రో, శక్తి యాప్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మాదకద్రవ్యాల వాడకం వల్ల యువత భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు శ్రీకాకుళం జిల్లా పోలీసులు చేపడుతున్న కార్యక్రమాలకు యువత సహకరించాలన్నారు. శక్తి యాప్ ద్వారా పోలీసు శాఖ అందిస్తున్న సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెండో పట్టణ సీఐ పి.ఈశ్వరరావు, ఎస్ఐ లక్ష్మీ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు సాత్విక్

**శ్రీకాకుళం, నవంబరు 24 (వార్త):** హిరమండలం సుభలాయ్ పునరావాస కాలనీలో నివాసముంటున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ గంగాధర్ పండా, అనూషల కుమారుడు సాత్విక్ పండా (విక్కీ) ప్రథమ సంవత్సర జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కుటుంబీకులు, బంధువులు, స్నేహితులు, అభిమానుల నడుమ వైభవంగా జరిగాయి. కేక్‌ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.



## జన సైనికుడి కుటుంబానికి రూ.5లక్షల ప్రమాద బీమా అందజేత



**మందస, నవంబరు 24(వార్త):** అంబుగాం గ్రామానికి చెందిన జనసైనికుడు బల్ల పాపారావు ప్రమాదవశాత్తు ఇటీవల మరణించారు. ఆయన కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్ ను మంగళగిరి పార్టీ ఆఫీస్ లో జనసేన పార్టీ కార్యదర్శి, ఎంఎల్సీ కొణిదెల నాగబాబు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ చైర్మన్ తమ్మారెడ్డి శివశంకర్, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తళ్లూరి అందించారు. క్రియాశీల సభ్యత్వం తీసుకున్న ప్రతీ ఒక్క జనసైనికుడికి పార్టీ అండగా ఉంటుందని, ప్రతీ ఒక్క జనసైనికుడు, వీరమహిళలందరూ కూడా క్రియాశీల సభత్వాన్ని తీసుకోవాలని జనసేన నేతలు కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్, పలాస నియోజకవర్గ ఇన్చార్జి వేగులవాడ దుర్గారావు, జిల్లా కార్యదర్శి మజ్జి భాస్కరరావు, రాష్ట్ర ప్రచార కమిటీ జిల్లా కోఆర్డినేటర్ కంచరాన అనిల్కుమార్, మందస మండల నాయకులు ఇంటెనుక ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# విధ్వంసకర కార్గో ఎయిర్పోర్ట్ వద్దు

**-తక్షణమే రద్దు చేయాలి**

**-బాధిత రైతుల డిమాండ్**

**భేతాళపురంలో ప్రత్యేక సమావేశం**



**మందస, నవంబరు 24(వార్త):** ఉద్దానం భూముల్లో విధ్వంసకర కార్గో ఎయిర్పోర్ట్ వద్దని, ఈ నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలని భేతాళపురంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో రైతులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాధిత రైతు బత్తిని ఉమాపతి మాట్లాడుతూ కార్గో ఎయిర్ పోర్ట్ కోసం ఒక్క సెంటు భూమి కూడా ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. భూములకి సంబంధం లేని కొందరు వ్యక్తులు ఎయిర్పోర్ట్ వస్తే ఉద్యోగాలు వస్తాయని మభ్య పెట్టి లేని పోని అబద్ధాలతో ప్రచారం చెయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కీలు ఉగేందర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు భేతాళపురంలో ఎంతమంది రైతులకు నష్టం జరుగుతుందో స్పష్టమైన ప్రకటన విడుదల చేయాలని ప్రభుత్వం, అధికారులను కోరారు. ఎయిర్ పోర్ట్ వస్తే భూములతో పాటు కుటుంబ, మానవ సంబంధాలకి కూడా తీవ్రమైననష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత రైతులు ఐక్యంగా ఉండి భవిష్యత్లో ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

మహిళలు మాట్లాడుతూ రాజకీయాల కతీతంగా కార్గో ఎయిర్పోర్ట్ వ్యతిరేక కమిటీ చేస్తున్న ఈ పోరాటాన్ని గుర్తించి తక్షణమే పచ్చని ఉద్దానం పల్లెల్లో కార్గో ఎయిర్పోర్ట్ నిర్ణయం వెనక్కి తీసుకోవా లని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం బాధిత రైతులు కార్గో ఎయిర్పోర్ట్కి వ్యతిరేకంగా తీర్మానం చేసి సంతకాలు చేశారు. కార్యక్రమంలో భేతాళపురం గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కీలు తెల్లయ్య, కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు కొమర వాసు, బత్తిని లక్ష్మణ్, భూమడియా పురుషోత్తం, గ్రామ కమిటీ కార్యదర్శి మడియా రుషి, వార్డు మెంబెర్ సంగారు కృష్ణారావు, బత్తిని దేశయ్య, బత్తిని ఉమాపతి, దున్న కుబేరుడు, గార ఆనందు, సాహుకరి కృష్ణారావు, గార శాంతమ్మ, కీలు మోహన్రావు, తాడల దామోదర్, జుత్తు హేమారాజు, దున్న హేమరాజు, జుత్తు అప్పలస్వామి, దున్న పార్వతి, ఇరోతు దేవరాజు, బత్తిని గున్నమ్మ, బత్తిని దేవరాజు, కదంబల కృష్ణారావు, కార్గో ఎయిర్ వ్యతిరేక కమిటీ సభ్యులు నల్ల పరుశురాం, గుంటు లోకనాథం, గుంటు రామస్వామి, రాంపురం సర్పంచ్ పోట్టి ధర్మారావు, మహిళలు, యువకులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగచైతన్య పుట్టినరోజు వేడుకలు



**శ్రీకాకుళం, నవంబరు 24(వార్త):** హీరో అక్కినేని నాగచైతన్య పుట్టిన రోజు సందర్భంగా శ్రీకాకుళం అక్కినేని అభిమానులు అనురాగ శాంత నిలయంలోని పిల్లలు, వృద్ధులకు భోజనాలు ఏర్పాటు చేశారు. కేక్ కటింగ్ పిల్లల సమక్షం లో ఘనంగా జరిపారు. తమ హీరో ఎన్నో విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అక్కినేని నాగ చైతన్య, అఖిల్ ఫ్యాన్స్ ప్రెసిడెంట్ గురు చరణ్, వైస్ ప్రెసిడెంట్ సంతోష్, హరిగోపాల్, అశోక్, వినయ్, సురేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డిమిరియా రోడ్డును బాగు చేయించాలి



**మందస, నవంబరు 24(వార్త):** ఎంతో ప్రాధాన్యత కలిగిన డిమిరియా గ్రామానికి వెళ్లే రహదారి పాడైందని, తక్షణమే మరమ్మతులు చేసి.. బాగు చేయాలని జనసేన పార్టీ అధ్యక్షుడు కుప్పాయి గోపాలరావు కోరారు. ఈ మేరకు సోమవారం ఆయన.. ఎంపీడీవో వై.వెంకటరమణకు వినతి పత్రం అందజేశారు. మందస నుంచి డిమిరియా గ్రామం వరకు 1.6కిలోమీటర్ల రహ దారి పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందన్నారు. ప్రతీ రోజూ వందలాది వాహనాలు, చదువుకునే విద్యార్థులు, వ్యాపారస్తులు, వివిధ అవసరాలకు మందస వెళ్లే స్థానికులకు ఇదే దారిలో రాకపోకలు సాగిస్తుంటారన్నారు. ఇటీవల చిన్న, చిన్న ప్రమాదాలు కూడా జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మండల పరిషత్ నిధులతో రహదారిని బాగు చేసి, ఆదుకోవాలని కోరారు.

## 'శాతవాహన' ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



**మందస, నవంబరు 24(వార్త):** హరిపురంలో గల శాతవాహన జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో బైరిసారంగపురంలో నిర్వహించిన ప్రత్యేక సేవా శిబిరం విజయవంతమైంది. జెమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో రోగులకు ఈసీజీ, బీపీ, షుగర్, కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. మందులను పంపిణీ చేశారు. శిబిరంలో సుమారు 178మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో శాతవాహన కళాశాల ఏఓ బి.శివ, ప్రిన్సిపాల్ దుదిష్టినాయుడు, ఎన్.ఎస్.ఎస్ పీఓ రామకుమార్, స్థానిక సర్పంచ్ ప్రతినిధి రట్టి గణేష్, ఏజీఎం బి.చిన్నారావు, అసిస్టెంట్ మేనేజర్ ఆర్.తిరుపతి రావు, ఏరియా మేనేజర్ వెంకటేష్, కె.మణికంఠ వైద్యులు ఆల్తాఫ్, ప్రీతి, కె.ఈశ్వంరావు, టెక్నీషియన్స్ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.


## ప్రతి నిర్వాసితునికి న్యాయం జరిగేలా కృషి



**మెళియాపుట్టి, నవంబరు 24(వార్త):** ఆఫ్షోర్ రిజర్వాయర్ నిర్వాసిత గ్రామంలో అర్హత ఉండి, ప్యాకేజీ అందని వారు ఎవరైనా ఉంటే.. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి వారికి న్యాయం చేసేందుకు కృషి చేస్తానని కోసమల పీఏసీఎస్ అధ్యక్షుడు సలాన మోహనరావు అన్నారు. కోసమల పీఏసీఎస్ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరు లతో మాట్లాడారు. చీపురుపల్లిలో నిర్వాసితుల వినతి మేరకు ఎమ్మెల్యే ఆదేశాలతో డీ పట్టా భూములు ఉన్న నిర్వాసిత లబ్ధిదారులకు 42 లక్షల రూపాయలు చెక్కులు అందించనున్నట్లు తెలిపారు. అర్హులుంటే ఎవరి స్థాయికి తగ్గట్టుగా వారు వారికి న్యాయం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ సిలార్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నంబాల వెంకటరావు, పాతపట్నం ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి బైరిసింగి దినకర్, మండల తెలుగు యువత అధ్యక్షుడు బసవ పరమేశ్వర్ రెడ్డి, జాడుపల్లి ఎంపీటీసీ ప్రతినిధి, డాక్టర్ కదంబల పైడ్రాజు, సీనియర్ తెలుగు దేశం పార్టీ నాయకులు ఇప్పిలి కృష్ణారావు తదితరులు ఉన్నారు.

## గోకర్ణపురంలో రైతన్న మీ కోసం

**కంచిలి, నవంబరు 24(వార్త):** గోకర్ణపురంలో సోమవారం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి సురేష్కుమార్ పర్యవేక్షణలో నిర్వహిం చారు. వ్యవసాయ శాఖ సహాయకులు, ఉద్యాన శాఖ సహాయకులతో కలిసి రైతుల వద్దకు వెళ్లి వ్యవసాయ పరిస్థితులపై చర్చించారు. రెవెన్యూ, ఇంజనీ రింగ్, ఇరిగేషన్ శాఖల సిబ్బంది అధికారులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యారు. రైతులకు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ వ్యవసాయ రంగంలో ఐదు విధానాలతో కార్యాచరణ అమలు గూర్చి చర్చించా రు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ అనే పంచ సూత్రాల గూర్చి వివరించారు.



## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**పలాస, నవంబరు 24(వార్త):** పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఐ.శ్రీనివాసులు కోరారు. రోజువారీ శానిటేషన్, అభివృద్ధి పనుల తనిఖీల్లో భాగంగా సోమవారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం లోని 30వ వార్డులో ఆయన కౌన్సిలర్ ప్రతినిధి డొక్కరి శంకర్, వార్డు నాయకు లతో కలిసి శానిటేషన్ను తనిఖీ చేశారు. ఉదయపురం చాకలి వీధి కోర్టు రోడ్డు జంక్షన్ వద్ద కల్వర్టు రిపేర్ని గుర్తించి దానిని వెంటనే మరమ్మత్తులు చేయించాలని ఇంజనీరింగ్ సిబ్బందిని ఆదేశించారు. రామలక్ష్మణ కాలనీ, హడ్కో కాలనీల్లో కాలువల్లో సిల్టును సత్వరమే తొలగించాలని సూచించారు. తాగునీటి కొళాయిలకు చాలా ప్రదేశాలలో ట్యాపులు లేకపోవడానికి గుర్తించి వాటికి వెంటనే హెడ్లను బిగించాలని ఇంజనీరింగ్ సిబ్బందికి ఆదేశించారు. వార్డులో ఉన్న ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి అక్కడ ఉన్న విద్యార్థులకు వారికి అందుతున్న సౌకర్యంల గూర్చి అడిగి తెలుసుకున్నారు. తాగునీటికి ఇబ్బందిగా ఉన్నట్లు విద్యార్థులు.. కమిషనర్ దృష్టికి తీసుకురాగా వెంటనే అక్కడ ఉన్న సాంకేతిక సిబ్బందిని పిలిపించి, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పలాస జీడిపిక్క సెంటర్ వద్ద స్థానిక హోటల్ ని పరిశీలించి ప్లాస్టిక్ వాడవద్దని హోటల్ యజమానిని కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో 30వ వార్డ్ కౌన్సిలర్ ప్రతినిధి డొక్కరి శంకర రావు, సచివాలయం ఇంజనీరింగ్ కార్యదర్శిలు, ప్లానింగ్ కార్యదర్శులు, శాని టేషన్ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన 'ఆదిత్య' జాతీయ సేవా శిబిరాలు

**మందస, నవంబరు 24(వార్త):** బాలిగాం ఆదిత్య జూనియర్, డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం శిబిరాలు ముగిశాయి. ముగింపు సందర్భంగా ముఖ్య అతిథులుగా ఉమాగిరి గ్రామపెద్దలు శిష్టు బాబ్జి, స్కూల్ హెచ్ఎం తేజేశ్వరరావు, పితాతొళి సర్పంచ్ సుధాగణపతి వలంటీర్ తో కలిసి భోజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కళాశాల యాజమాన్యంల్ల, కార్యక్ర మాన్ని సహకరించిన గ్రామస్తులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రైమరీ స్కూల్ హెచ్ఎం వైకుంఠరావు, ప్రిన్సిపల్స్ ప్రవీణ్, ప్రసాద్, పీఓలు కృష్ణారావు, మన్మధరావు, అధ్యాపకులు రవిశంకర్, శ్రీనివాసరావు, వలంటీర్స్ పాల్గొన్నారు.



## సూపర్ సిక్స్ అమలు చేసిన చంద్రబాబు



**మందస, నవంబరు 24(వార్త):** ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మేరకు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కిందని కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భావన దుర్యోధన అన్నారు. రంగనాథపురంలో రైతన్న మీకోసం కార్యక్రమం సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాగు భూమి ఉన్న రైతు కుటుంబాలందరికీ అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం ద్వారా రెండు విడతల్లో 14000 వారి ఖాతాలకు జమ చేశారన్నారు. మూడో విడత 6000 వచ్చే మార్చి నాటికి వస్తాయన్నారు. రైతులకు సబ్సిడీపై యాంత్రీకరణ వస్తువులు ఇస్తున్నామన్నారు. రైతులు ధాన్యం ఇచ్చిన 24 గంటల్లోనే డబ్బులు జమవుతున్నాయన్నారు. గత వైసిపి ప్రభుత్వం రైతులకు పెట్టిన ధాన్యం బకాయిలు సుమారు 1700 కోట్లు రూపాయలు ఈ ప్రభుత్వం చెల్లించిందన్నారు. ప్రతి రైతు ఆరోగ్యంగా ఉండాలంటే తమ ఇంటి వెనక భాగంలో కూరగాయలు సాగు చేయాలని కోరారు. శాసనసభ్యురాలు శిరీష నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, విత్తనాలు ఎరు వులు సకాలంలో అందించారన్నారు. పాడి రైతులకు గోకులాలు, పశువుల దాణా పంపిణీ, పశువుల ఆరోగ్య రక్షణకు సకాలంలో టీకాలు పంపిణీ చేయించారని, ఇది మన మంచి ప్రభుత్వమన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు.

కార్యక్రమంలో భావన ఢిల్లీశ్వరరావు, పందిరి రామారావు, పందిరి భాస్కరరావు, పందిరి శ్రీను, పందిరి బాలకృష్ణ, బాల సరస్వతి జోగారావు, గున్న విక్రమ్, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## వజ్జ బాబూరావుని కలిసిన మున్సిపల్ కమిషనర్



**పలాస, నవంబరు 24(వార్త):** ఏపీటీపీసీ చైర్మన్ వజ్జ బాబూరావుని పలాస మున్సిపాలిటీ నూతన కమిషనర్ ఐ.శ్రీనివాసులు సోమవారం మర్యాదపూర్వ కంగా కలిశారు. ఆయనను దుశ్శాలువాతో సత్కరించారు.

## అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం



**సోంపేట, నవంబరు 24(వార్త):** అన్నదాతకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఏఎంసీ చైర్మన్ మద్దిల విజయలక్ష్మి అన్నారు. సోమవారం ఆమె ..మాకన్నపురం సర్పంచ్ మద్దిల నాగేశ్వరరావుతో కలిసి బుషాభద్ర పంచా యతీలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రైతులను కలిసి కరపత్రాలు అందజేశారు. వ్యవసాయ అభివృద్ధికి ప్రభుత్వం తగు సహాయం అందిస్తుందన్నారు. గత ప్రభుత్వం కంటే మెరుగైన సహా యంతో రైతులు డిమాండ్కు తగ్గ పంటలను పండించాలని సూచించారు. రసాయనిక ఎరువులను తగ్గించుకోవాలన్నారు. సేంద్రీయ వ్యవసాయాన్ని మరింతగా పెంచి ప్రజల ఆరోగ్యానికి బాసటగా నిలవాలని రైతులను కోరారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులను చైతన్యపరిచేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషి అమోఘమన్నారు. కార్యక్రమంలో మద్దిల యుగంధర్, మద్దిల జగన్నాయకులు, బోరాడ బాలకృష్ణ, వీఆర్వో జోగేశ్వరరావు, అగ్రికల్చర్ అసి స్టెంట్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలి



**పలాస, నవంబరు 24(వార్త):** సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని మదర్థెరిస్సా పాఠశాల ప్రిన్సిపాల్ వజ్జ భవాని అన్నారు. సోమ వారం రామకృష్ణాపురంలోని సత్యసాయి విద్యానికేతన్లో శ్రీ సత్యసాయి శత జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజానికి బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడమంటే చట్టం, నైతిక విలువలు, మను షుల పట్ల మానవత్వం.. ఇవన్నీ కలగలసిన జీవన విధానం కలిగి ఉండటమేనని చెప్పారు. శ్రీ సత్యసాయి సంస్థ అందించేది విలువలతో కూడిన విద్య అని చెప్పారు. విద్యార్థులు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్ల రామేశం, ప్రిన్సిపాల్ ప్రీతి చౌదరి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. క్రికెట్ నెట్ ప్రాక్టీసు పిచ్(కోర్టు)ను పూండికి చెందిన శ్రీ సత్యసాయి భక్తులు కొంచాడ సుకన్య, గోవిందరావు దంపతులు బహుకరించారు. పలాసకు చెందిన ప్రముఖ జీడి వ్యాపారి బెల్లాల సత్యనారాయణ 20 కేవీ జనరేటర్ అందజేశారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## గ్రామాల్లో 'రైతు మీ కోసం' సదస్సులు

**ఇచ్ఛాపురం, నవంబరు 24(వార్త):** ఇచ్ఛాపురం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో "రైతు మీకోసం" కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ వ్యవసాయ విలువ పెంపు, రైతుల ఆదాయం పెంపు లక్ష్యాలుగా పెట్టుకొని వచ్చే రబీ, ఖరీఫ్ మరియు రబీ-2026 సీజన్లకు సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయబడుతోంది. నీటి వినియోగ ఆప్టిమైజేషన్, ఎరువుల తగ్గింపు, సహజ వ్యవసాయం ప్రోత్సాహం, బయో-ఇన్‌పుట్ల వినియోగం, యాంత్రీకరణ వంటి అంశాలను ప్రతి కుటుంబ స్థాయిలో చేర్చుతూ కార్యక్రమం కొనసాగుతుంది. కార్యక్రమంలో భాగంగా రైతులకు మరియు గ్రామస్తులకు ముఖ్యమంత్రి సందేశ పాంప్లెట్‌లు పంపిణీ చేసి, కార్యక్రమ లక్ష్యాలపై అవగాహన కల్పించారు. ఇన్నెసుపేట గ్రామంలో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ అధికారి అజయ్ కుమార్ ఎంపీడీఓ ప్రభాకర్ రావు లు పాల్గొని భవిష్యత్ పంట ప్రణాళికలు, వనరుల వినియోగం, సహజ వ్యవసాయం ప్రయోజనాలపై వివరించారు. తేలుకుంచిలో జరిగిన సమావేశంలోతహశీల్దార్వేంకటరావు పాల్గొని ఇంటర్ క్రాపింగ్, నీటి నిర్వహణ, కుటుంబ ఆధారిత వ్యవసాయ ప్రణాళికపై రైతులకు అవగాహన కల్పించారు.

# క్రీడలతో మానసికోల్లాసం

### ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**పోలాకి, నవంబరు 24(వార్త):** ఈదులవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గ్రిక్స్ ఆటల పోటీలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి హాజరై పోటీలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిజ జీవితంలో ఆరోగ్యంగా ఉండాలంటే ఆడుతూ పాడుతూ చదువుతూ దేహదారుఢ్యం , మానసిక వికాసం చాలా అవసరమని తెలిపారు. అదే మానసిక వికాసం రావాలంటే క్రీడలు ఒక ఔషధమని పేర్కొన్నారు. కానీ ఈ రోజుల్లో జీవితం ఒక యంత్రంలా పనిచేస్తుందని ఉదయాన్నే లేచేసరికి ఉరుకులు పరుగులు తీస్తూ చదువుకే అంకితం అవుతున్నారని తెలిపారు. ఒక మనిషి చదువుకే పరిమితం కాకుండా క్రీడలు, ఆటలు పాటలు వంటివి అలవర్చుకోవాలని తెలిపారు ఈ రోజు మన దేశవ్యాప్తంగా క్రీడలకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి ధన్యవాదములు తెలుపుకుంటున్నాం అని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నాణ్యమైన విద్య అందిస్తున్నామని ప్రతి విద్యార్థి తిండి నుంచి వేసుకున్న షూస్ వరకు ప్రతి ఒక్కటి నాణ్యమైనది ఇస్తున్నామని విద్యా ప్రమాణాలు పెంచడానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నామని కొనియాడారు. అదేవిధంగా ఉపాధ్యాయుల కొరత లేకుండా ప్రతి సంవత్సరం మెగాడిఎస్సి ని రూపుదిద్దే విధంగా కార్యక్రమాలు చేస్తామని కూటమి ప్రభుత్వం ప్రతి ఒక్క సామాన్యుడికి అందుబాటులో ఉండేలా కార్యక్రమాలు చేస్తున్నిమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు పోలాకి పిఎసిఎస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు, సర్పంచ్లు తర్ర లక్ష్మీనారాయణ, చిట్టి సింహాచలం, రావాడ గణపతిరావు, బొమ్మాళి బలరాం, నగరపు రమణయ్య, భాస్కరరావు, ఎర్రయ్య, తహాశీల్దార్, ఎంపీడీవో, మండల విద్యాశాఖ అధికారి, ప్రధానోపాధ్యాయులు, వివిధ మండల పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల తలసరి ఆదాయం పెంచడమే లక్ష్యం



**సోంపేట, నవంబరు 24(వార్త):** రైతుల తలసరి ఆదాయాన్ని మరింతగా పెంచి వారి జీవితాన్ని మరింత సుఖమయం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సోంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు ఈ రైతుల తలసరి ఆదాయాన్ని మరింతగా పెంచి వారి జీవితాన్ని మరింత సుఖమయం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సోంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు టి.భవాని శంకర్రావు, మండల వ్యవసాయ అధికారి బి నరసింహమూర్తి పేర్కొన్నారు. అధికారులు సోంపేట తాళ్లబద్ర వేర్వేరుగా రైతన్న మీకోసం కార్యక్రమాలను సోమవారం నిర్వహించారు. ఆయాచోట్ల రైతులతో సమావేశమై అనేక విషయాలపై చర్చించారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా రైతుల అభివృద్ధి లక్ష్యంగా రైతులు వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. డిమాండ్ అనుగుణంగా పంటలు వేయాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయంతో ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. రసాయనిక వ్యవసాయాన్ని క్రమేణా తగ్గించుకోవాలని సూచించారు. ప్రభుత్వం ఇచ్చే మెరుగైన ప్రోత్సాహకాలతో మరింత ఉత్సాహంతో నాణ్యమైన దిగుబడులు సాధించేందుకు కృషి చేయాలని కోరారు.

## ఆధార్ కేంద్రాలను పరిశీలించిన ఎంఈఓ



**నరసన్నపేట, నవంబరు 24(వార్త):** పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల ఆధార్ అప్డేట్ కార్యక్రమాలను ఎంఈఓ దాలినాయుడు పరిశీలించారు. సోమవారం నరసన్నపేటలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఆధార్ కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దీనివలన ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.

## రాళ్ల దారిలో వెళ్లేదెలా?



**నరసన్నపేట, నవంబరు 24(వార్త):** నరసన్నపేట మండలం కోమార్తి పంచాయతీ లకిమేర గ్రామం వద్ద రహదారి అంతా రాళ్లు తేలి ఉండడంతో ఎన్నో ఇబ్బందులకు గురి అవుతున్నామని స్థానిక వాసులు తెలిపారు. ద్విచక్ర వాహనాలపై వెళ్తుంటే టైర్లు ధ్వంసం అవుతున్నాయని చోదకులు అవస్థలు పడుతున్నారు. సోమవారం పేట నుంచి లకిమేర మీదుగా సత్యవరం వెళ్లే రహదారి ఇలా దర్శనమిస్తుందని పేర్కొన్నారు. రహదారి పనులకు శంకుస్థాపన చేసిన పనులు ముందుకు సాగలేదని వాపోయారు.

## రాళ్లపాడు వాసిని సన్మానించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్




**పోలాకి, నవంబరు 24(వార్త):** రాష్ట్ర సృజనాత్మక, సాంస్కృతి సమితి, ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో విజయవాడలో 22, 23 తేదీల్లో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో పోలాకి మండలం రాళ్లపాడు గ్రామానికి చెందిన గేదెల నీలయ్య విజేతగా నిలిచారు. "నవయుగ వైతాళికుడు గురజాడ" కవితకు బహుమతి పొందారు. ఈయనను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశా ఆదివారం ఘనంగా సన్మానించి బహుమతి అందజేశారు.

## పీఎం శ్రీ పాఠశాలలో ఘనంగా ఎన్సీసీ డే

**నరసన్నపేట, నవంబరు 24(వార్త):** నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలో ఘనంగా ఎన్ సీసీ డే సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్సీసీ ఆఫీసర్ లక్ష్మణరావు మాట్లాడుతూ.. నేటికి ఎన్సీసీ ఏర్పడి 78 ఏళ్లు పూర్తి అయిందని చెప్పారు. ఎన్సీసీ ఫ్లాగ్ను ఉపాధ్యాయుడు సాయి శ్రీనివాస్ ఆవిష్కరించారు.



## తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్న ప్రజలు..!



**జలుమూరు, నవంబరు 24(వార్త):** చల్లవానిపేట జగనన్న కాలనీలో గత మూడు రోజులుగా త్రాగునీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు తెలిపారు. పది రోజుల నుంచి ఇదే సమస్యతో సతమతమవుతున్నామని స్థానిక సర్పంచ్ పంచ రెడ్డి రామచంద్రరావు మూడు రోజులు వాటర్ ట్యాంకీతో నీటి సరఫరా చేశారని తెలిపారు. శాశ్వత పరిష్కారం చేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## జనసేన కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందజేత




**నరసన్నపేట, నవంబరు 24(వార్త):** మాకివలస గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీల కార్యకర్త రావాడ ఉదయ్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో రూ.5లక్షల బీమా మొత్తాన్ని ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు ఆయన కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "జనసేన పార్టీ ఎప్పుడూ కార్యకర్తల కష్టాన్ని మరవదు. వారి కుటుంబాల కోసం బలంగా నిలబడుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నరసన్నపేట నియోజకవర్గ ఇన్‌చార్జి బలగ ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, జనసైనికులు జితేంద్ర, శ్రీను, అసిరినాయుడు పాల్గొన్నారు.

## జలుమూరు ఎస్ఐని ప్రశంసించిన ఎస్పీ



**జలుమూరు, నవంబరు 24(వార్త):** జలుమూరు ఎస్సై అశోక్ బాబును ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి ప్రశంసించారు. ఆదివారం జలుమూరు పోలీస్ స్టేషన్లో అశోక్ బాబు మాట్లాడుతూ.. ఇటీవల కాలంలో నరసన్నపేట సర్కిల్ పరిధిలో పలు కేసుల్లో నేరస్థులను పట్టుకోవడంలో తన సహకారం ఉండడంతో అభినందించారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో కేసుల పరిష్కారానికి మరింత కృషి చేస్తానన్నారు. సిబ్బంది ఆయన ప్రశంసించారు.

## సంతోషి మాత సమాఖ్య నూతన కార్యవర్గం

**ఇచ్ఛాపురం, నవంబరు 24(వార్త):** ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధి 7 వ వార్డు సంతోషి మాత నూతన సమాఖ్య అధ్యక్షురాలిగా నందిక హేమాలు జాయింట్ సెక్రెటరీగా ఇసురు కావ్య కోశాధికారి పన్ను పువ్వుల దేవి ఉపాధ్యక్షురాలు కమల సింగ్ సెక్రటరీ లు గా రెడ్డి సరస్వతి డీజీ లక్ష్మి గా లాది సింధు లు ను ఎన్నుకున్నారు. సంతోషిమాత ఎస్ఎల్ఎఫ్ 7 వార్డు ఇంచార్జి రంగాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.



## శివ దీక్ష స్వీకరించడం పూర్వజన్మ సుకృతం



**పలాస, నవంబరు 24(వార్త):** శివదీక్ష తీసుకోవడం ఒక వ్యక్తికి పూర్వ జన్మలో చేసుకున్న సుకృతం వల్లనే సాధ్యమవుతుందని, శివుని పై భక్తితో కూడిన దీక్ష స్వీకరించే వారికి మోక్షం పొందే మార్గమని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, పలాస పిఎసిఎస్ పూర్వ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్ ( బాబా), దువ్వాడ శ్రీకాంత్ లు అన్నారు. సోమవారం స్థానిక శివాజీ నగర్ లో గల శివాలయం వద్ద కిల్లి ఆనంద్ అనే భక్తుడు నిర్వహించిన ' శివ భిక్ష ' లో దువ్వాడ శ్రీధర్ ( బాబా) దువ్వాడ శ్రీకాంత్ తీర్థప్రసాదాలు స్వీకరించారు.

శివ స్వాములను ఉద్దేశించి వారు మాట్లాడుతూ, మానవుడి జీవితంలో ప్రశాంతత కోసం, మనిషిలో మార్పు తెచ్చేందుకు భగవత్ దీక్ష కలిగి ఉంటే జ్ఞానేంద్రిలను జయించడంతోపాటు సన్మార్గంలో నడిపించి మోక్షం కలిగే భాగ్యం లభిస్తుందన్నారు. ఈ సృష్టిలో సృష్టి స్థితి లయాలకు సకల చరా చర జీవకోటిని సంరక్షించుటకు నిత్యం ఆ పార్వతీ పరమేశ్వరులు ఆకైలాసంలో కొలువై ఉన్నారన్నారు. ఓం నమశ్శివాయ అనే పంచాక్షరి మంత్రమును నియమ నిష్ఠలతో స్తోత్రం చేసిన శివకోటి భక్తజనులకు సర్వ పాపములు పటా పంచలు కాబడి ముక్తి మోక్ష ఫల ప్రదంబుల నొసంగి జన్మ సార్థకం అవుతుందన్నారు. శ్రీరామచంద్రుడు శ్రీరామలింగేశ్వరుని, శ్రీకృష్ణుడు శివ దీక్షను, అర్జునుడు పాశుపత దివ్య దీక్షను స్వీకరించి ధరించినట్లు పురాణాలు చెబుతున్నాయి అన్నారు.

భక్త కన్నప్ప, పర్వతుడు, భక్త సిరియాలు డు మొదలైన వారు శివ దీక్షను పాటించినట్లు విక్రమాదిత్యుని తామ్ర శాసనం వలన తెలుస్తుందన్నారు. ఈ శివ భిక్షలో శంకర్, చౌదరి, ప్రదీప్, రవి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతను ఆదుకోవాలి

**-గత ఏడాది మోసం జరగకుండా చూడాలి**

**-కార్గో ఎయిర్ పోర్ట్ ఉద్దానంలో నిర్మించవద్దు**

**-వంశధారను ఇచ్ఛాపురం వరకు పొడిగించాలి**

**-మహేంద్ర రైతు సంఘం డిమాండ్**



**మందస, నవంబరు 24(వార్త):** అన్నదాత సమస్యలు పరిష్కరించి, ఆదుకోవాలని మహేంద్ర రైతు సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ మిస్క శ్రీకాంత్ కు వినతిపత్రం అందజేశారు. వరి ధాన్యం సేకరణకు సమయం వచ్చినందున రైతులకు రైస్ మిల్లర్లు చేస్తున్న చేసే మోసాలను తహసీల్దార్ వివరించారు. అన్ లోడు ఛార్జిలు పేరుతో 80కిలోల బస్తాకు 20రూపాయలు, ట్రాక్టర్ మామూలు 100రూపాయలు, 80కిలోలకు బదులు 83కిలోలు తేమ శాతం క్రింద బస్తాకు 5నుండి 10 కేజీలు వరకు గత ఏడాది మోసం చేశారన్నారు. ఈ ఏడాది పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాలు మాదిరిగా ధాన్యం బస్తాకు 800 నుండి 1000 రూపాయలు వరకు బోనస్ ఇవ్వాలని, రైతులు పండించిన ప్రతీ పంటను ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాలు ద్వారా కొనుగోలు చేయాలని, మందస నుండి హరిపురం వరకు బీటి రోడ్డుకు ఇరువైపులా జంగిల్ క్లిరెన్స్ చేయాలని కోరారు. తితిలీ తుఫాన్ వల్ల ఉద్దానంలో రైతులు తోటలు పాడయ్యాయని, వాటి స్థానంలో నాణ్యమైన మొక్కలు 90% రాయతీపై ఇప్పించాలని, తరతరాలుగా వున్న చిన్నపాటి కమతాలలో కొబ్బరి, జీడీ, మామిడి, పనస, మునగ, మొక్కలు పెట్టి కుటుంబ అవసరాలు.. పిల్లల చదువులు, పెళ్లిళ్ళు, అన్నీ ఆ చిన్న కమతం తాకట్టుపెట్టి కష్టపడి అప్పులు తీర్చుకుంటూ జీవనోపాధి గడుపుతున్న ఉద్దానం రైతులు కడుపు కొట్టి కార్గో విమానాశ్రమము కడతామని, విమానాశ్రయం వస్తే బాగుపడతారనడం రైతులు దురదృష్టమన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం పునఃపరిశీలన చేసుకోవాలని కోరారు. అదేవిధంగా వంశధారను ఇచ్ఛాపురం వరకు పొడిగించాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో మహేంద్ర, చైతన్య రైతు సంఘం నాయకులు బెస్త కామేశ్వరావు, మామిడి మాధవరావు, కొర్ల హేమారావుచౌదరి, శిస్తు బాపూజీ తదితరులు ఉన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈఓలు



**ఇచ్ఛాపురం, నవంబరు 24(వార్త):** ఇచ్ఛాపురం మండల, మున్సిపాలిటీ పరిధిలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ముత్యాలమ్మపేట పాఠశాలల్లో విద్యావార్షిక తనికీలు ఇరువురు మండల విద్యాశాఖాధికారులు కురమాన అప్పారావు మరియు ఎస్ విశ్వనాదం లునిర్వహించారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు, విద్యార్థుల స్కిల్స్ పై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అభ్యాసన సామర్థ్యాల అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి అభ్యాసన మెరుగుకు ప్రత్యేక అభ్యాసన కార్యక్రమాలు పాఠశాలల్లో నిర్వహించి, విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలు మెరుగు పరచాలని ఉపాధ్యాయులకు ఇరువురు ఎంఇఓ లు సూచించారు. ప్రతి విద్యార్థి దారాలంగా చదవడం, రాయడం, గణితంలో చతుర్విద ప్రక్రియలు పై సమగ్ర అవగాహన కల్పించాలని ఇరువురు మండల విద్యాశాఖాధికారులు సూచించారు. ప్రతి విద్యార్థివారి అభ్యాసన సామర్థ్యాలు పరిశీలించి ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు ఇచ్చారు. పాఠశాల రికార్డులు పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నిర్వహణ తీరును పరిశీలించి విద్యార్థులతో పాటు భోజనం రుచి చూసారు. ఇరువురు లతో పాటు దేవరాజు, సోమేశ్వరరావు, సత్యనారాయణ,మోహనరావు, బి గణేష్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మిత్తన నిమ్మయ్య, డబ్బురి ధనలక్ష్మీబాయి, శివకుమార్ ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





# అన్నదాత సంక్షేమం కూటమి ప్రభుత్వంతో సాధ్యం

**మందస, నవంబరు 24(వార్త):** అన్నదాత సంక్షేమం కూటమి ప్రభుత్వంతో సాధ్యమని బీసీ వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ దాసరి తాతారావు అన్నారు. మందస మండలంలోని లొహరిబంద పంచాయతీ లో ప్రతిష్టాత్మకంగా రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తాతారావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, శాసనసభ్యురాలు గౌతు శిరీష సౌజన్యంతో పలాస నియోజకవర్గం మందస మండలం లోహరిబంద పంచాయతీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఇంటింటిని సందర్శించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, మత్స్య రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న విప్లవాత్మక మార్పులకు దోహదపడే ప్రోత్సాహకాలను వివరించారు. అన్నదాత సుఖీభవ పథకం ఆవశ్యతను రైతులకు వివరిస్తూ ప్రతిష్టాత్మక సూపర్ సిక్స్ పథకాలను రైతులకు విశదీకరించారు. కార్యక్రమంలో పంచాయతీ టీడీపీ అధ్యక్షుడు బద్రి కోదండరావు, అందాల రామారావు, జోగ జానకిరావు, రాపాక భువనేష్, ఊళ్ళ శంకర్, కోరాడ మోహనరావు, ముడిమించి రామస్వామి, గౌరకల భాస్కరరావు, తలగాన కృష్ణారావు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మోరు తల్లీ.. ఎయిర్‌పోర్టు రాకుండా చేయు తల్లీ..!

### -రాంపురంలో గ్రామ దేవతకు మహిళల ప్రత్యేక పూజలు



**మందస, నవంబరు 24(వార్త):** అమ్మోరు తల్లీ నీవైన కనికరించు తల్లీ.. అధికారులు పట్టించుకోవడంలేదు.. నాయకులు మా బాధను పెడచెవిని పెట్టారు.. ఉద్దానం అధ్వాన్నం చేయడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించకుండా చేయుతల్లీ అంటూ.. మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. పలాస నియోజకవర్గంలోని మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లో కార్గో ఎయిర్ పోర్టు నిర్మించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఎయిర్ పోర్టు నిర్మాణం ఆపడానికి ఏడాది కాలంగా రైతులు అలుపులేని పోరాటం చేస్తున్నారు. నిర్బంధాన్ని ఎదిరిస్తున్నారు. బాధిత రైతులకు ప్రజాసంఘాలు వెన్నుదన్నుగా నిలుస్తుండడంతో ఉద్దానంలో కార్గో ఎయిర్ పోర్టు నిర్మించవద్దని రైతులు ముక్త కంఠంతో నినదిస్తున్నారు. ప్రభుత్వం, అధికారులు ఎయిర్ పోర్టు నిర్మాణానికి సన్నహాలు చేస్తుండడంతో రాంపురం గ్రామంలోని మహిళలు వినూత్నంగా గ్రామదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. కార్గో ఎయిర్ పోర్టు ఉద్దానాన్ని రాకుండా చూడు తల్లీ అంటూ ముర్రాటలతో ఆలయానికి వెళ్లి, ప్రత్యేక పూజలు చేశారు. ఎంతో కష్టపడి సంపాదించుకున్న రైతుల భూములతో ఉద్దానం రైతులు బతుకుతున్నారని, వారి బతుకులను బూడిదపాలు కాకుండా చేయుతల్లీ అంటూ ప్రార్ధనలు చేశారు. మా ప్రార్ధనలు ఫలించేలా చేయు తల్లీ.. మళ్లీ నీకు గ్రామస్తులంతా పండగ చేస్తామంటూ మొక్కుకున్నారు. గ్రామ కులదైవం శ్రీబిడిమి చండేశ్వరి అమ్మవారితో పాటు మా గ్రామ నలువైపులా కొలువై ఉన్న దేవతామూర్తులందరికీ, గ్రామ మహిళలంతా అత్యంత భక్తి శ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ముర్రాటిలిచ్చి, పసుపు నీళ్లతో అభిషేకం చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. 'మా పవిత్రమైన ఈ గ్రామానికి, మా భూములకు ఎటువంటి ఆపద రాకుండా, అమ్మవారు రక్షణ కవచంలా నిలవాలని' అమ్మా, నీ ఆశీస్సులు మాపై ఉన్నంత కాలం, మా పచ్చని ఉద్దానాన్ని, మా భవిష్యత్తుకు ఎటువంటి అంతరాయం కలగదని నమ్ముతున్నామన్నారు.

## రైతు సంక్షేమ పథకాలపై అవగాహన



**కొత్తూరు, నవంబరు 24 ( వార్త ) :**మాతల గ్రామంలో రాష్ట్రవ్యాప్తంగా రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంట్ తెదేపా అధ్యక్షులు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.రైతుల పెట్టుబడుల భారం తగ్గించడం, రైతులను ఋణబాధల నుండి బయటపెట్టడం, పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం, వ్యవసాయంలో శాస్త్రీయ పద్ధతులు అమలు చేయడం, నీటి వనరుల అభివృద్ధి లాంటి పథకాలు రైతు జీవితంలో సానుకూల మార్పులకు దోహదపడ్డాయని ఆయన తెలిపారు.రాబోయే ఐదేళ్లలో రైతు జీవితాన్ని మరింత బలోపేతం చేయడానికి భారీ ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని కలమట వెంకటరమణ మూర్తి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక రైతులు పాల్గొని ప్రస్తుత పథకాలు, లబ్ధులు, రాబోయే అభివృద్ధి చర్యలపై అధికారులను ప్రశ్నించారు. ప్రతి అంశంపై అధికారులు సమగ్ర వివరణ ఇవ్వడం జరిగింది.

## జిల్లాలో ఆర్మీ బ్రిగేడియర్ రాజీవ్ పర్యటన

**శ్రీకాకుళం,నవంబర్24(వార్త):**తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా డిప్యూటీ జనరల్ ఆఫీసర్ కమాండింగ్ బ్రిగేడియర్ ఎస్.రాజీవ్ శ్రీకాకుళంలోని ఆర్మీ కాంటీన్‌ని సోమవారం సందర్శించారు. అనంతరం మాజీ సైనికులు, వీర నారీమణులతో సమావేశమయ్యారు. ఆర్మీ క్యాంటీన్ చిన్నది కావడంతో సమ స్యలు ఎదురవుతున్నాయని, ఇంటిగ్రేటెడ్ సైనిక భవన్ ఆవరణలోనే క్యాంటీన్ ఏర్పాటు చేసేలా చూడాలని మాజీ సైనికులు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనికి బ్రిగేడియర్ స్పందిస్తూ త్వరలో సమస్యలకు పరిష్కారం చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ క్వార్టర్స్ తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా నుంచి కల్నెల్ అజిత్ శర్మ, యూ.ఆర్.సి. జనరల్ మేనేజర్ విశ్రాంత కల్నెల్ ముత్తు, మాజీ సైనికుల చైర్మన్, కెప్టెన్ పి.ఈశ్వరరావు, శ్రీకాకుళం జిల్లా సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ ఎ. శైలజ, విజయ నగరం జిల్లా సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ ప్రసాదరావు, శ్రీకాకుళం ఆర్మీ కాంటీన్ మేనేజర్ పప్పల గోవిందరావు, జిల్లా మాజీ సైనికుల సమాఖ్య అధ్యక్షులు పూర్ణచంద్రరావు కటకం, వైస్ ప్రెసిడెంట్ వి.సూర్యనారాయణ, జన రల్ సెక్రటరీ పి.మురళీధరరావు, కోశాధికారి ఎం.సింహాచలం, హానరరీ ప్రెసిడెం ట్‌లు బర్రి సంజీవరావు, తర్రా కృష్ణారావు, తమ్మినేని కృష్ణారావు, ఆమదాలవలస ప్రెసిడెంట్ తాంద్ర జనార్దన్, సభ్యులు బి.రాంబాబు, పి.శ్రీనివాసరావు, ఎం. రాములు, ఎన్. లక్ష్మీనారాయణ, ఇ.రాజారావు, ఎం.నాగభూషణరావు, ఎస్. అప్పలసూరి, జి.అమ్మ న్నమ్మ, పి.పద్మావతి, డి.భారతి, విజయలక్ష్మి, పి.జమున, మాజీ సైనికులు పాల్గొన్నారు.



# రైతుల పక్షపాతం..కూటమి ప్రభుత్వం

### -"రైతన్నా మీ కోసం" వారోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.




**పోలాకి, నవంబరు 24(వార్త):** చల్లబంద కుసుమపోలవలస గ్రామాల్లో "రైతన్న - మీకోసం" కార్యక్రమానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శ్రీకారం చుట్టి గ్రామంలో రైతుల ఇంటింటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయం రాష్ట్ర బలం%ో% అన్నదాతకు అండగా మన మంచి ప్రభుత్వమేనని, నీటిభద్రత నుండి అగ్రిటెక్ వరకు%ా% 20 వేల రూపాయల వార్షిక సాయం వరకు రైతు అభ్యున్నతే కూటమి లక్ష్మని రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన అన్నదాతలకు హృదయపూర్వక నమస్కారాలు తెలుపుతూ, వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్థంభమని, తమ ప్రభుత్వం రైతు రాజ్య స్థాపన కోసం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. "నేనూ రైతు బిడ్డనే%ా% రైతు ఎకరాలో ఏం సమస్య ఉంటుందో నాకు తెలుసు,అందుకే రాబోయే 5 సంవత్సరాల్లో రైతుని రాజును చేయడానికి ప్రభుత్వం నీటిభద్రత, పంటల మార్పిడి, అగ్రిటెక్ ప్రోత్సాహం, ప్రకృతి వ్యవసాయం, యాంత్రీకరణ అనే 5 ప్రధాన విధానాలతో ముందుకు సాగుతోంది" అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపట్టిన కీలక చర్యలను వివరించారు. అన్నదాత సుఖీభవ %-ౄవీ% కిసాన్ ద్వారా సంవత్సరానికి ?20,000 సహాయం, రెండు విడతల్లో ?6300 కోట్లకు పైగా నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. డ్రిప్%-%స్ప్రింక్లర్లపై 70% నుండి 100% వరకు సబ్సిడీ, ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఖరీఫ్ %ఽ% రబీకి రాయితీ విత్తనాల పంపిణీ, ఉద్యాన పంటలకు ఫ్రూట్ కేర్ ద్వారా అదనపు ఆదాయం. ధాన్యం, ఉల్లి, మామిడి, కోకో, పొగాకు వంటి పంటల కొనుగోలుకు ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున మద్దతు.కిసాన్ డ్రోన్లు, శాటిలైట్ సర్వే, డీప్ టెక్ ఆధారంగా పంటల పరిశీలన,పశు సంవర్ధక %ఽ% ఆక్వా రైతులకు ప్రత్యేక సబ్సిడీలు, విద్యుత్ రాయితీలు,అదే విధంగా గ్రామస్థాయిలో జరుగుతున్న "పొలం పిలుస్తోంది" కార్యక్రమం ద్వారా 40 వేల గ్రామాల్లో 11 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష సలహాలు అందుతున్నాయని తెలిపారు."అన్నదాత నవ్వితేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నవ్వుతుంది. మీ ప్రతి ఎకరాకు నీరు, మీ ప్రతి ఇంటికి ఆదాయం, మీ ప్రతి పంటకు గిట్టుబాటు ధర ఇది మన ప్రభుత్వ వాగ్దానం..భరోసా" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పిఎసిఎస్ చైర్మన్ భైరి భాస్కరరావు, తర్ర లక్ష్మీనారాయణ చిట్టి సింహాచలం, భైరి అచ్చెన్నాయుడు, పైల రాజేంద్ర, కూన రాంబాబు, బోర అప్పలరాజు, తులసిపాటి కృష్ణంరాజు తహశీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ శాఖ, సచివాలయం సిబ్బంది కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు అధికారులకు ప్రశంసాపత్రాలు





**నరసన్నపేట, నవంబరు 24(వార్త):** శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖలో అత్యుత్తమ విధి నిర్వహణ కనబరుస్తూ ప్రజాభద్రత, నేర నియంత్రణ, శాంతి భద్రత పరిరక్షణలో విశేష కృషి చేసిన అధికారులు గౌరవాదరాలతో సత్కరించబడ్డారు. వివిధ విభాగాల్లో ప్రశంసనీయ సేవలు అందించిన వారికి జిల్లా ఎస్పీ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాసరావు, జలుమూరు ఎస్సై అశోక్ బాబు, పోలాకి ఎస్సై రంజిత్ కుమార్, సారవకోట ఎస్సై అనిల్ కుమార్ ముఖ్యంగా గుర్తింపు పొందారు. ప్రజా సమస్యల పరిష్కారం, నేరాల విచారణలో చురుకుదనం, శాంతి భద్రత నిర్వహణలో అప్రమత్తత, చట్టం పట్ల నిబద్ధతను ప్రదర్శించినందుకు వారు ప్రశంసార్హం ఎంపికయ్యారు. జిల్లాలో శాంతి భద్రతను మరింత బలోపేతం చేసే దిశగా చేస్తున్న ఈ అధికారులు సేవలు ఆదర్శప్రాయమని, ఇటువంటి గుర్తింపులు మరిన్ని మంది అధికారులను ప్రజాసేవలో మరింత అంకిత భావంతో పనిచేయడానికి ప్రేరేపిస్తాయని ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పోలీసులు, సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు హాజరై అధికారులకు అభినందనలు తెలిపారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే బగ్గు



**పోలాకి, నవంబరు 24(వార్త):** కుసుమపోలవలసలో ఉన్న ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులు చదువు గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు సరైన బోధన అందించాలని సూచించారు అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాలగా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. విద్యార్థుల హాజరు శత శాతం ఉండేలా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థుల సామర్థ్యాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యాభ్యాస తీరును పరిశీలించి వారి నుంచి ప్రశ్న వేసి సమాచారం తెలుసుకున్నారు. అనంతరం అధికారులు మెనూ ప్రకారం విద్యార్థుల ఆహారాన్ని అందించాలని వారిని నివసిస్తున్న ప్రాంగణాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మరియు మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పిఎసిఎస్ చైర్మన్ భైరి భాస్కరరావు తర్ర లక్ష్మీనారాయణ చిట్టి సింహాచలం, భైరి అచ్చెన్నాయుడు, పైల రాజేంద్ర, కూన రాంబాబు, బోర అప్పలరాజు, తులసిపాటి కృష్ణంరాజు తహశీల్దార్, ఎంపీడీవో, ఉపాధ్యాయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## త్రుటిలో తప్పిన భారీ ప్రమాదం



**కొత్తూరు, నవంబరు 24 (వార్త ) :** కొత్తూరు మండలం ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో భారీ ప్రమాదం త్రుటిలో తప్పింది. భారత్ పెట్రోలియం ట్యాంకర్ ఒకటి ప్లాంట్ వైపు ప్రయాణిస్తుండగా, పాలకొండ రోడ్డుపై వేలాడుతున్న ఫైబర్ కేబుల్‌లు ట్యాంకర్‌పై తగలడంతో పక్కనే ఉన్న ఎలక్ట్రిక్ సప్లై వైర్లు లాగబడి తీవ్రమైన ఎర్తింగ్ ఏర్పడింది.

విద్యుత్ శాఖ అధికారుల అప్రమత్తతతో పెద్ద ప్రమాదం తప్పింది. క్షణాల్లో చిగుర్చిన స్పార్కులతో అగ్నిప్రమాదం సంభవించే పరిస్థితి నెలకొంది.సమీపంలోని ప్రజలు ఈ దృశ్యం గమనించి అరుస్తున్నందున, డ్రైవర్ వెంటనే సడన్ బ్రేక్ వేసి వాహనం నిలిపాడు. వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం అందించగా, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించి విద్యుత్ సరఫరాను వెంటనే నిలిపివేశారు. విద్యుత్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టారు.ఈ సమయంలో పోలీసులు కూడా చేరుకొని ట్రాఫిక్‌ను నియంత్రించి మరింత ప్రమాదం సంభవించకుండా చర్యలు తీసుకున్నారు. స్థానికులు మాట్లాడుతూ, "పెట్రోలియం ట్యాంకర్ ఉన్న సమయంలో ఇలా ఎర్త్ రావడం చాలా ప్రమాదకరం. డ్రైవర్ చాకచక్యం, విద్యుత్ శాఖ వేగవంతమైన స్పందన వల్ల ప్రాణాపాయం తప్పింది" అని చెప్పారు.ప్రజలు అయితే ఈ సంఘటనకు కారణమైన ఫైబర్ కేబుల్‌ల నిర్లక్ష్యం పట్ల విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో వీటిని సక్రమంగా తొలగించాలని సంబంధిత శాఖలను కోరుతున్నారు.



# వైభవంగా సత్యసాయి శతవర్ష వేడుకలు



**మందస, నవంబరు 24(వార్త):** సాయినామ స్మరణతో మందస మారుమోగుతోంది. భగవాన్ శ్రీసత్యసాయిబాబా శతవర్ష వేడుకలు మందసలో వైభవంగా కొనసాగుతున్నాయి.

శ్రీసత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. రెండు వేల మందికి అన్నదానం చేశారు. నగర సంకీర్తన భక్తి, శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఆదివారం మహానగర సంకీర్తన జరిపారు. మహిళల కోలాటం ఆకట్టుకుంది. సత్యసాయికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

ప్రత్యేక రథంలో సత్యసాయిబాబా చిత్రపటాన్ని మందస పురవీధుల్లో ఊరేగించారు. ఉదయం నగర సంకీర్తన, ప్రశాంతి పతాకావిష్కరణ, రథోత్సవం, మధ్యాహ్నం 23 కేకులు కటింగ్, నారాయణ సేవ సాయంత్రం 6 గంటల నుండి శత దీపారాధన, నామసంకీర్తన, బాల వికాస్ పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలు,



ఊయల ఉత్సవం, మంగళ హారతితో తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో కన్వీనర్ వూనా ఈశ్వర రావు, జోనల్ కన్వీనర్ బమ్మిడి బైరాగి, యూత్ కన్వీనర్ మద్ది శివ, మద్ది మోహనరావు, యువకులు, మహిళలు, బాలవికాస్ గురువులు, పిల్లలు, సుమారు 200మంది భక్తులు పాల్గొన్నారు.





Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546